గ్రామాల్లో పర్యటించిన మంత్రి సీతక్క

భూమి పూజ చేస్తున్న మంత్రి సీతక్క

ములుగురూరల్, ఆగస్టు16 : ములుగు మండలంలోని రామచంద్రాపురం,మద్దునూరు తండా గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క శుక్రవారం పర్యటించారు. రామచంద్రాపురంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుంచి 3 కిలో మీటర్ల మేర చేపట్టిన గ్రావెల్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి ప్రహరీకి భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ముద్దునూతరు తండాలో నూతనంగా నిర్మించిన మేరా మ్మయాడి గుడిలో ప్రత్యేక పూజలు చేసి, చుట్టూ ప్రహరీతోపాటు తాగునీటి కోసం బోరు వేసేందుకు నిధులను కేటాయించారు. అనంతరం తండాకు చెందిన మహిళలతో కలిసి మంత్రి నృత్యం చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. సీతక్క మాట్లాడు తూ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం.. ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం నిత్యం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పీ అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ దవాఖానల్లో డీఎంహెచ్‌వో తనిఖీ

దవాఖానను తనిఖీ చేస్తున్న మధుసూదన్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 16 : భూపాలపల్లిలోని ప్రైవేట్ దవాఖానల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రజల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం పలు ప్రైవేట్ దవాఖానలను డీఎంహెచ్‌వో మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని యోధ దవాఖానను సందర్శించి తనిఖీ చేశారు. అక్కడి వసతులు, సేవలు అందిస్తున్న వైద్యాధికారుల వివరాలను అడిగి తెలుసుకునారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైద్య సేవలకు సంబంధించిన ఫీజుల వివరాలు, స్పెషలిస్ట్ డాక్టర్లు, డ్యూటీ చేసే డాక్టర్ల పేర్లను సూచిక బోర్డ్‌పై ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించినట్లు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయాలని, అధిక ఫీజు లు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో హెచ్చరించారు.

IN THE COURT OF THE PRINCIPAL DIST JUDGE AT MULUGU

I A. No. 101 of 2023
in OS No. 156 of 2022
Mozaffer Omer khan ...Petitioner/ Def. No.6
And
T. Gopichand & others ...Respondents
To,
1. Syeda Mazhar Siddiqui W/o Md. Fasiuddin Moin, Aged about: 66 years, occp; Partner, R/o Flat No. 202, Ansari Enclave, Hanumannagar, Mehidipatnam, Hyderabad. R.No.3.
2. Mir Maqsoos Latif Abbasi, S/o Latifuddin, Aged about: 75 years, Occp: Partner, R/o H.No. 2-7-550, Mukarampura, Karimnagar District. R. No.4.
3. Pindi Ravi S/o Lingaiah, Aged about: 65 years, Occp: EX. Sarpanch. R/o Mallampally Village, Mulugu District. R.No. 6.

NOTICE

Please take notice that the petitioner/ Defendant No .6 filed a petition in this case to reopen his evidence and also filed his affidavit in lieu of chief examination. The same is posted to 05-9-2024 for your notice. There fore, You are here by summoned to appear in the above said court either in person or through an advocate on the above said date by 10.30 AM. Failing which the matter will be heard and decided in your absence.

(By order of the court)
Sd/- **M.VENKATESHWAR RAO**
ADVOCATE, MULUGU. Cell: 9963060968.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, గుజ్జ మధుప్రియ, భర్త: సురేష్, వయస్సు: 32 సం॥, వృత్తి: గృహిణి, నివాసం: కాళేశ్వరం, మం॥ మహదేవపూర్, జిల్లా జయశంకర్ భూపాలపల్లి. షెడ్యూలు: జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మండలం మహదేవపూర్, గ్రామపంచాయితి కాళేశ్వరం, జిల్లా ములుగు ఏరియాకు చెందిన మాజే కాళేశ్వరం శివారులోని వార్డు నెం. 4 లో ఆర్.సి.సి దాబా ఇల్లు గిట్టుగా ఇచ్చిన ఇంటి నెం. 4-118/B గల ఇల్లు ఇంటికి సంబంధించిన భాశీస్థలం విస్తీర్ణము 174.35 చ.గ.లు లేక 145.77 చ.మీ.లు గలదు. కట్టబడి విస్తీర్ణము 896.07 చ.ఫీ.లు గలది, లో కల ఈ హద్దులు.

తూర్పు : ఎస్.కె. జానీ గారి ఇల్లు
పడమర : గ్రామపంచాయితి రోడ్
ఉత్తరం : ఎస్.కె. జానీ గారి ఇలు
దక్షిణం : మెకల బాలాజీ గారి ఇల్లు

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మంథని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BHUPALPALLY

O.S. No. 195 of 2022
Between:
Devulapalli Srinivasulu
...Petitioner/Plaintiff
Vs
1. Kore Sammaiah
2.Burugadda Adinarayana
...Defendants
To,
Burugadda Adinarayana, S/o Mallaiah, Age 57 yrs, Occ: Singareni employee R/o Q.No. MD-345, KL Mahindra Nagar, Bhupalpally, Jayashankar Dist, (Defendant no.2)
...Defendant no.2.

NOTICE

Whereas the above named Plaintiff have filed a suit for a suit for a recovery of money against you. The said case is posted on 22-08-2024 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

"By Order of the Court"
Sd/- **V. Srinivasa Chary**
Advocate, Bhupalpally
Cell: 9848852091

మంగపేట : అనారోగ్య సమస్యలు తెలుసుకుంటున్న వైద్య సిబ్బంది

చెరుపల్లిలో వైద్య శిబిరాలు

మంగపేట ఆగస్టు 16 : మండలంలోని మంగపేట పీహెచ్‌సీ పరిధి చెరుపల్లి పల్లె దవాఖాన(హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్) వైద్యుడు తరుణ్ బృందం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, బెస్తగూడెం కాలనీల్లో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాపిడ్ ఫీవర్ సర్వే జరిపి, డ్రైడే నిర్వహించారు. శిబిరాల్లో ఏఎన్ఎం మమత, ఆశ కార్యకర్త విజయలక్ష్మి పాల్గొన్నారు.

బస్వరాజుపల్లిలో..

గణపురం : మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బస్వరాజుపల్లి గ్రామ పంచాయతీలో వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ గౌతమ్, హెచ్ఈవో మురళీధర్ రెడ్డి, పీహెచ్ ఎన్ కృష్ణవేణి, సూపర్‌వైజర్ రాజేశ్వరి, విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్, పరమేశ్వర్, కళావతి, పార్వతి, ఏఎన్ఎం కళావతి పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఎండీ జావిద్(ఫైల్)

ములుగు రూరల్, ఆగస్టు16 : ములుగు జిల్లా కేంద్రానికి చెందిన యువకుడు ఎండీ జావిద్ అదృశ్యమైనట్లు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు. మే 10న ఉద యం 9 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన జావిద్ తిరిగి రాకపోవడంతో తండ్రి ఎండీ జాహెద్ జూన్ 22న ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని, సదరు యువకుడి ఆచూకీ ఇంత వరకూ లభించలేదని పేర్కొన్నారు. ఎవరికైనా కనిపిస్తే 8712670081 (ఎస్సై), 8712670082 నంబర్లలో సంప్రదించి సమాచారం అందించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పాండవుల గుట్టల అభివృద్ధికి కృషి

- ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం
- 20న పర్యాటక, దేవాదాయశాఖ మంత్రులు, చైర్మన్ పరిశీలన
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి గుట్టల పరిశీలన

రేగొండ : పాండవుల గుట్టలోని పెయింటింగ్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

రేగొండ, ఆగస్టు 16 : ప్రకృతి సిద్ధమైన పాండవుల గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రేగొండ మండలం తిరుమలగిరి శివారులోని పాండవుల గుట్టలను ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఎత్తయిన గుట్టలపై ఉన్న పురాతన శిల్పాలు, పెయింటింగ్‌లు, గృహాలు, పాండవులు కొలువుదీరిన గృహం, గుట్టలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన చరిత్ర కలిగిన గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ఈ నెల 20న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో పాటు టూరిజం శాఖ చైర్మన్, ఇతర అధికారులు రానున్నట్లు తెలిపారు. అలాగే, మండలంలోని కొడవటంచ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం కూడా ఉందని, వీటిని కలుపుతూ టూరిజం కారిడార్‌గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. చుట్టు పక్కల ప్రాంతాలను కలుపుతూ రహదార్లు నిర్మిస్తామన్నారు. ఇక్కడి శిల్పాలు, పెయింటింగ్‌లు ఇప్పటికీ చెక్కు చెదరకుండా అద్భుతంగా ఉన్నాయన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పాండవుల గుట్టల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు తెలిపారు. ఇందుకు గాను మంత్రుల పర్యటన ఖరారైనట్లు చెప్పారు. గతంలో కూడా అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో నరేశ్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ శ్వేత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్‌రావు, కాంగ్రెస్ నాయకులు ఇప్పకాయల నర్సయ్య, మోడెం ఉమేశ్‌గౌడ్, మ్యాకల భిక్షపతి, పున్నం రవి, మైస భిక్షపతి, ఏనుగు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూపాలపల్లిలో వాటర్ ట్యాంకుల పనులు ప్రారంభం

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి పట్టణ ప్రజలకు తాగునీటిని అందించేందుకు అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అలాగే, పట్టణంలోని మంజూర్ నగర్‌లోని వంద పడకల ప్రభుత్వ దవాఖానలో సుమారు 1200 కేఎల్ సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కలెక్టర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బీసీ కాలనీ గ్రీన్ ల్యాండ్ ఏరియాలో 800 కేఎల్ కెపాజిటీతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్, కారల్ మార్క్స్ కాలనీలో 1100 కేఎల్ కెపాజిటీతో నిర్మించే ట్యాంక్ పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు ఉన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

వెంకటాపురం(నూగూరు) : గొత్తికోయగూడెంలో పర్యటిస్తున్న కలెక్టర్ దివాకర

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 16 : ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న వైద్యులు, అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావం తో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ టీఎస్ దివాకర సూచించారు. శుక్రవారం ఆయన మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా ప్రభుత్వ దవాఖానను సందర్శించి, పరిసరాలు, వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లా డి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు మందుల నిల్వపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ నూగూరు గ్రామానికి చేరుకొని పలు ఇండ్లను సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

గొత్తికోయ గూడేన్ని సందర్శించిన కలెక్టర్

తాడ్వాయి : జలగలంచ వలస ఆదివాసీ గొత్తికోయ గూడేన్ని కలెక్టర్ టీఎస్ దివాకర శుక్రవారం సందర్శించారు. రెండు రోజుల క్రితం సీపీఎం నాయకులు గొత్తికోయ గూడేల్లో సమస్యలపై వినతిపత్రం ఇవ్వగా స్పందించిన కలెక్టర్ సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట సీపీఎం కార్యవర్గ సభ్యుడు రత్నం రాజేందర్, నాయకులు రాజేశ్, రాజు, రాము, రమేశ్, ఉంగయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలను బలోపేతం చేయాలి

ములుగురూరల్ : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలను పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తూ అవసరమైన అదనపు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణను సక్రమంగా చేపట్టాలన్నారు. సమావేశంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అలాగే, సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంభనకు తోడ్పాటు అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీఆర్‌డీవో సంపత్‌రావు, లీడ్‌బ్యాంకు మేనేజర్ జయప్రకాశ్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, వీవోలు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి క్రీడోత్సవాలు

గోవిందరావుపేట, ఆగస్టు 16 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పస్రా పోలీసుల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పేర్లు నమోదు చేసుకున్న యువకులు శనివారం ఉదయం 9 వరకు రావాలని సూచించారు.

జడ్జిని సన్మానిస్తున్న ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాస్

కాళేశ్వరంలో జిల్లా జడ్జి పూజలు

కాళేశ్వరం, ఆగస్టు 16 : కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణ బాబు కుటుంబసమేతంగా శుక్రవారం పూజలు చేశారు. వీరికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ వారికి స్వామి వారి చిత్రపటం అందజేసి సన్మానించారు.

భూపాలపల్లి రూరల్ : ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

మంగపేట : ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కాళేశ్వరం : ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న భక్తులు

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

ఆలయాల్లో మహిళల ప్రత్యేక పూజలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్ : శ్రావణ శుక్రవారం సందర్భంగా భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి మంజూర్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతంలో వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ గీతా మందిరం ఆలయం, శివాలయం, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ వేంకటేశ్వర ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, గణపురంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో, రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, అన్ని మండలాలు, గ్రామాల్లో కూడా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

కృష్ణకాలనీ : సామూహికంగా వరలక్ష్మీ వ్రతం పూజలు చేస్తున్న భక్తులు

రోడ్డు ప్రమాద బాధితుడికి సీఐ చేయూత

దవాఖానలో చికిత్స చేయిస్తున్న సీఐ నాగార్జునరావు

కాటారం, ఆగస్టు 16 : బైక్‌పై వెళ్తూ గొర్రెలు అడ్డుగా రావడంతో అదుపుతప్పి కిందపడి గాయాలపాలైన వ్యక్తిని నైట్ డ్యూటీలో ఉన్న కాటారం సీఐ నాగార్జునరావు స్వయంగా దవాఖానకు తరలించి ఆదుకున్న ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ కాటారం వైపు నుంచి మహదేవపూర్‌కు బైక్‌పై వెళ్తుండగా అకస్మాత్తుగా గొర్రెలు రోడ్డుపైకి రావడంతో వాటిని ఢీకొని కిందపడి గాయాలపాలయ్యాడు. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళ్తున్న సీఐ నాగార్జునరావు క్షతగాత్రుడిని గమనించాడు. వెంటనే తన వాహనంలో మహదేవపూర్ సీహెచ్‌సీకి తీసుకెళ్లి స్వయంగా చికిత్స చేయించారు. విషయం తెలిసి దవాఖానకు వచ్చిన బాధితుడి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

అదుపు తప్పి కారు బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

బోల్తాపడిన కారువద్ద క్షతగాత్రులు

చిట్యాల, ఆగస్టు 16 : మండలంలోని నైన్‌పాక శివారులో కారు అదుపు తప్పి బోల్తాపడగా ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్(వీ) గ్రామానికి చెందిన సాండేసరి రమేశ్ తన తండ్రి నెల మాసికం నిమిత్తం తల్లి వీరక్క, ఇద్దరు కుమారులతో కలిసి కారులో కాళేశ్వరం వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని నైన్‌పాక శివారులో కారు అదుపు తప్పింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న రమేశ్‌కు తీవ్రగాయాలు కాగా, కుమారులు, తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా చిట్యాల సివిల్ దవఖానకు తరలించారు. అక్కడి నుంచి వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

ఏటూరునాగారం, ఆగస్టు 16 : మండల కేంద్రంలోని శివాల యం వీధిలో గావిడి రాములును హత్య చేసిన సంఘటనలో ముగ్గు రు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. రాములుకు ఉన్న మూడు ఎకరాల భూమిని కాజేయాలనే దురుద్దేశంతో ఈ నెల 4న ఎడం సారమ్మ, ఏనక సరిత, ఎడం శివ నాగరాజు కర్రలు, చేతులతో అతడిని కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. దెబ్బలకు తీవ్రంగా గాయపడిన రాములు ఈ నెల 10న స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. రాములు అన్న కూమార్తె సోమలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ముగ్గురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాజుద్దీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

కాటారం, ఆగస్టు 16 : మండలంలోని దామెరకుంటకు చెందిన జంజర్ల రంజిత్ వెన్నెముక సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు సిఫార్సుతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు రూ. 1.75 లక్షల ఎల్‌వోసీ మంజూరు కాగా, శుక్రవారం బాధితుడి కుటుంబానికి మంత్రి పీఏ అందజేశారు.

టీఎస్ఎండీసీ పీవోగా శ్రీకాంత్

ఏటూరునాగారం, ఆగస్టు 16 : టీఎస్ఎండీసీ పీవోగా అలువాల శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పీవోగా పనిచేస్తున్న శ్రీరాములు మాతృశాఖకు బదిలీ అయ్యారు. కాగా, జిల్లా కేంద్రంలోని భూగర్భ జల విభాగంలో జియాలజిస్టుగా పనిచేస్తున్న శ్రీకాంత్ ఏటూరునాగారం టీఎస్ఎండీసీ పీవోగా డిప్యూటేషన్‌పై బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 16 : భూపాలపల్లి నిరుద్యోగ యువత వృత్తి నైపుణ్య శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి టీ శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, వొకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి హైదరాబాద్‌లోని ఎల్టీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ ద్వారా రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, డిష్ వాషర్, ఎయిర్ కండిషనర్ రిపేర్, ఎల్‌టీవీ, ఓఎల్ఈడీ, మానిటర్, మైక్రోవేవ్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ హెచ్ఏ రిపేర్లలో నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 100 మందికి 90 రోజుల పాటు శిక్షణ ఇస్తూ రూ. 4000 స్టైఫండ్ అందజేస్తారని, ఆసక్తి గల వారు 24లోగా www.tgbcstu dycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-24071178 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై తాజుద్దీన్

యువత మత్తుకు బానిస కావొద్దు

ఏటూరునాగారం, ఆగస్టు 16 : యువత మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్సై తాజుద్దీన్ సూచించారు. మండలంలోని జీడివాగు సమీపంలోని కుమ్రం భీం గొత్తికోయగూడెంను పోలీసులు సందర్శించి, ఇంటింటా తనిఖీలు చేపట్టారు. అనంతరం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ గూడెంలో అనుమానాస్పదంగా ఎవరైనా కన్పిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సివిల్,సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు

కళాకారుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 16 : జయశంకర్ భూపాపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఓనపాకల కుమార్, ఉపాధ్యక్షుడిగా మైస ఎర్రన్న(శంకరయ్య), ప్రధాన కార్యదర్శిగా మాంకాల యాకూబ్, కోశాధికారిగా ఎండీ ఖలీల్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కమ్మల ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఆత్మకూరి మహేందర్, సలహాదారులుగా బిర్రు మహేందర్, కందగట్ల విజయకుమార్, కార్యవర్గ సభ్యులుగా సురేందర్, చిలుముల మధుబాబు, చీకట్ల శంకర్, జాడి సుమలత, రజిత, రాధిక, స్వాతి, స్వప్న, శ్యామల, శిరీష, మానిక, అనిత, నాగమణి, గౌరవాధ్యక్షుడిగా రవి ఎన్నికయ్యారు.

పూజలు చేస్తున్న విగ్రహ దాత దంపతులు మోహన, మోతీలాల్

విగ్రహ దాతలకు ఘన సన్మానం

కృష్ణకాలనీ, ఆగస్టు 16 : భూపాలపల్లి 11వ వార్డు పెద్దకుంటపల్లిలో నిర్మిస్తున్న అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించేందుకు పెద